మాట్లాడుతున్న జడ్జి గణేశ్

చట్టాలపై అవగాహన ఉంటేనే నేర నియంత్రణ

- సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి గణేశ్
- పేదలు ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి

ఓదెల, జనవరి 18 : చట్టాలపై ప్రజలకు అవగాహన ఉంటే నేరాల నియంత్రణ చాలా వరకు తగ్గుతాయని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి గణేశ్ పేర్కొన్నారు. కనగర్తి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులు, గ్రామస్తులతో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో జడ్జి గణేశ్ పాల్గొని న్యాయ సంబంధ విషయాలను వివరించారు. చట్టాలు తెలవడంతో నేరాలు చేయకుండా జాగ్రత్త పడడానికి వీలుంటుందన్నారు. క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దని, కొన్ని సార్లు నేరాలకు పాల్పడి ఆ తర్వాత పశ్చాత్తాప పడుతారని వివరించారు. నేర రహిత సమాజం కోసం చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రమేశ్, సెకండ్ క్లాస్ జడ్జి శంకరయ్య, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఆంజనేయులు, లోక్‌అదాలత్ మెంబర్లు లక్ష్మీకాంతరెడ్డి, శ్రీనివాస్‌రావు, తిరుపతి, అడ్వకేట్లు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించాలి

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 18 : మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించాలని ఆర్జీ-2 జీఎం బీ వెంకటయ్య అన్నారు. ఈ మేరకు ఆర్జీ-2 వకీల్‌పల్లి గనికి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రేమిడియేషన్ మేషర్స్ కింద స్వయం ఉపాధి పొందే శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడంలో భాగంగా శనివారం కమ్యూనిటీ హాల్ పెంచికల్‌పేటలో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత జూట్ బ్యాగ్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఆర్జీ-2 ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య ముఖ్య అతిథిగా, జీఎం వెంకటయ్య విశిష్ట అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వృత్తి విద్య శిక్షణ ద్వారా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను చిన్న చిన్న పరిశ్రమలను స్థాపించి మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ఏఐటీయూసీ కార్యదర్శి రవీందర్, ఎస్‌వోటు జీఎం రాముడు, కార్యదర్శి తిరుపతి, డీజీఎం అనిల్‌కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో భాగస్వాములవ్వాలి

ఇంటి యాంటి లాక్ అలారం వినియోగంను వివరిస్తున్న రామగుండం సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 18 : నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాముల వ్వాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ సూచించారు. ప్రజలకు నేరాల నియంత్రణ కోసం యాంటి థెఫ్ట్ అలారం లాక్ వినియోగంపై శనివారం రామగుండం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కాలంలో ఇంటి దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో లాక్స్ వినియోగంతో చోరీలను ఆదుపు చేయవచ్చన్నారు. ప్రజలు నేరాల నియంత్రణలో సాంకేతికత అవసరాన్ని గుర్తించి వినియోగించుకోవాలని, ఇంటికి తాళాలు వేసి, బయటకు, ఊర్లకు వెళ్లే వారంతా ఇంటికి యాంటి థెఫ్ట్ అలారం లాక్ పరికరం సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్ర రావు, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ సతీశ్, ఆర్ఐ దామోదర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పేదలకు అండగా పుట్ట లింగమ్మ ట్రస్టు

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



ముక్తి ఆశ్రమంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధూకర్

మంథని, జనవరి 18: మంథని నియోజకవర్గ ప్రజలకు పుట్ట లింగమ్మ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటుందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ భరోసానిచ్చారు. మంథని పట్టణంలోని 13వ వార్డులో ఓ అద్దె ఇంటిలో నివాసముంటున్న ఉడుత శివ ఇటీవల మృతి చెందగా, అద్దె ఇంటిలో కర్మకాండలు నిర్వహించడానికి యజమానులు ఒప్పుకోలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముక్తి ఆశ్రమంలో బాధిత కుటుంబ సభ్యులు కర్మకాండ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. శనివారం ఆ కుటుంబాన్ని పుట్ట మధూకర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రజలందరికీ సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పుట్ట లింగమ్మ ట్రస్టును ఏర్పాటు చేశామని చెప్పారు. తమ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడంతోపాటు ఎంతో మందికి అండగా నిలిచామన్నారు. అద్దె ఇళ్లలో నివసించే వారు తమ కుటుంబ సభ్యులు చనిపోయినప్పుడు కర్మకాండలు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా ముక్తి ఆశ్రమాన్ని ఏర్పాటు చేశామని గుర్తు చేశా రు. ఈ ఆశ్రమంలో ఆఖరి మజిలీ కార్యక్రమాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకోవచ్చన్నారు. ఇటీవల రావికం టి రుక్కమ్మ మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని పరామర్శించారు.

మహనీయుల చరిత్రను తెలిపేందుకే..

బడుగు, బలహీన వర్గాల కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను తెలిపేందుకే మంథనిలో విగ్రహాలు ఏర్పాటు చేశామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుదేనని ప్రశంసించారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బొక్కలవాగు వంతెన సమీపంలో ఉన్న విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం మాట్లాడుతూ.. బీసీలు రాజకీయంగా ఎత్తుకు ఎదిగారంటే అందుకు ఎన్టీ రామారావే కారణమన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మంథనిలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, మాచీడి రాజుగౌడ్, బెల్లకొండ ప్రకాశ్‌రెడ్డి, కాయితీ సమ్మయ్య, కొవ్వూరి శ్రీకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేటలో ఉచిత వైద్య శిబిరం

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 18: సింగరేణి ఆర్జీ-2 వకీల్‌పల్లి గని ప్రభావిత పెంచికల్‌పేటలో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్జీ-2 జీఎం వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత గాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడూ సామాజిక బాధ్యతగా ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ రవీందర్, ఎస్‌వోటు జీఎం రాముడు, గ్రామ కార్యదర్శి తిరుపతి, డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ మహిపాల్, ఎస్‌వో షరీఫ్ మహ్మద్, పర్యావరణ అధికారి వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

పాలకుర్తి : జీడీనగర్‌లో పర్యటిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 18 : దవాఖాన పరిసరాల శుభ్రతపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖానను శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో లేబర్‌గది, ఎంఐసీయూ, నూతనంగా నిర్మించిన బ్లాక్‌లోని మెడికల్ వార్డు, ఐసీయూను కలెక్టర్ పరిశీలించి, వైద్యసేవలపై ఆరా తీశారు. దవాఖానలో పారిశుధ్య నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ మెరుగైన పారిశుధ్య పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ నర్సింగ్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు జరుగుతున్న తరగతుల వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. దవాఖాన ఆర్ఎంవో డాక్టర్ రాజు, డాక్టర్ రేణుక, డాక్టర్ అశోక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన ఉన్నారు.

గ్రామసభల ద్వారా పథకాల అర్హుల ఎంపిక

పాలకుర్తి, జనవరి18: మండలంలోని జీడీనగర్ పంచాయతీలో శనివారం కలెక్టర్ కోయశ్రీహర్ష పర్యటించారు. గ్రామసభల ద్వారా రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

రాస్ప్ కంపెనీతో ట్రినిటీ కళాశాల ఒప్పందం

ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు మనోహర్‌రెడ్డి

నియామక పత్రాలు అందుకుంటున్న బీటెక్ విద్యార్థునులు

పెద్దపల్లి కమాన్, జనవరి 18 : హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రాస్ప్ ఐటీ కన్సెల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలకు మధ్య ప్రతిపాదిత గుర్తింపు (ఎంవోయూ-మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్) ఒప్పందాన్ని కుదుర్చు కున్నట్లు ట్రినిటీ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్‌రెడ్డి శనివారం తెలి పా రు. ఈ మేరకు కళాశాలలో కంపెనీ ప్రతినిధులతో ఎంవోయూపై సంతకాలు చేసు కున్న ట్లు పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం.. రాస్ప్ కంపెనీ ప్రతినిధులు కళాశాలలోని బీటెక్, ఎంబీఏ ఫైనలియర్ విద్యార్థులకు వారంలో రెండు రోజులు ప్రత్యేక శిక్షణ తర గతులు నిర్వహిస్తారు. విద్యా సంవత్సరం పూర్తయ్యాక, శిక్షణలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నేరుగా ఉద్యోగావకాశాలు కల్పిస్తారని వివరించారు. దీనిలో భాగంగా, ఇటీవల ట్రినిటీ కళాశాలలో బీటెక్ ఫైనలియర్ చదివే విద్యార్థునులకు రెండు నెలలుగా రాస్ప్ కంపెనీ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వగా, మంచి నైపుణ్యాలన్ని చూపిన ము క్సానా, హిమజా, శౌర్యను ఉద్యోగాలకు ఎంపిక చేసి, నియామక పత్రాలు అందజే శా రు. కళాశాల ప్రిన్సిపాల్ గణేశ్, అకాడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ఏవో సురేశ్ పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే విధుల సమయాన్ని కొనసాగించాలి

జ్యోతినగర్, జనవరి 18 : ఇటీవల ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల పని విధుల సమయాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రీయల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంపాని శంకర్ ఎన్టీపీసీ యాజమాన్యాన్ని కోరారు. శనివారం ఎన్టీపీసీలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన ఏరియా యూనియన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. యాజమాన్యం ఈ నెల 16 నుంచి షిఫ్ట్, జనరల్ షిఫ్ట్ సమయాలను మార్చుతో ఇటీవల విడుదల చేసిన సర్క్యులర్ ఎన్టీపీసీ ఉద్యోగులుగా పేర్కొందని, ఎన్టీపీసీలోని పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. యూనియన్ అధ్యక్షుడు గీట్ల లక్ష్మారెడ్డి, నాయకులు దండ రాఘవరెడ్డి, ఎండీ యాకూబ్, కే రాజ్‌కుమార్, టీ రవీందర్, బీ అర్జున్, కే పురుషోత్తం, కే మల్లేశ్ తదితరులు ఉన్నారు.

ఆర్జీ-3లో కన్నుల పండువలా బొమ్మల కొలువు

రామగిరి జనవరి 18 : రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సెంటినరీకాలనీలోని సీఎన్‌సీవోఏ క్లబ్ రామగుండం-3 ఏరియా సేవా, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు, విజయలక్ష్మీవెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బొమ్మల కొలువు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్ వెంకటేశ్వర రెడ్డి సునీత హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళలందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో లేడీస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1, 2 ఏరియాల సేవా అధ్యక్షురాలు అనితా లలిత్‌కుమార్, వనజావెంకటయ్య, లలితా గుప్త, లేడీస్ క్లబ్ కార్యదర్శి సీ హెచ్ గీతా రాణి, సంయుక్త కార్యదర్శి హరిణి, కోశాధికారి ప్రసూన, కమిటీ సభ్యులు లావణ్య, నిఖిత , కోమలితో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

పెద్దపల్లి టౌన్, జనవరి18: మాదిగ, మాధిగ ఉపకూలల వర్గీకరణ కోసం గత 30 యేండ్లుగా అలుపు ఎరుగని పోరాటాం చేస్తున్న మంద కృష్ణమాధిగపైన అనుచిత వాఖ్యలు చేసిన వ్యక్తులపైన సుమోటోగా కేసు నమోదు చేయాలని మాధిగ సంఘం నాయకుడు పల్లే సదానందం అన్నారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. జనవరి 21న, పెద్దపల్లికి మంద కృష్ణ మాదిగ వస్తున్నారని, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కళాకారులు, మాధిగ , దాని ఉప కూలాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు వడ్కపురం ఆనందం, కుక్క వంశీ, కట్కూరి సందీప్, బండ కురుణాకర్, కుమార్ పాల్గొన్నారు.

డ్రైనేజీలో దిగబడిన లారీ.. తప్పిన ప్రమాదం

డ్రైనేజీలో ఇరుక్కుపోయిన లారీ టైర్

మంథని, జనవరి 18 : మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం లారీ రోడ్డు ప్రక్కనే ఉన్న డ్రైనేజీపైకి ఎక్కడడంతో కూలి పోయింది. దీంతో లారీ టైరు డ్రైనేజీలో దిగబడి ఒకవైపు వంగి పోయింది. ఈ ఘటలో అక్కడ ఉన్న పూల బండి స్వల్పంగా దెబ్బతింది. అక్కడ ఎవరూ లేక పోవడంతో ఎలాంటి ప్రమాదం సంభవించలేదు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

- డీఎంహెచ్‌వో ప్రసన్నకుమారి
- బయో మెడికల్ వ్యర్థాలను పద్ధతి ప్రకారం వేరు చేయాలి

మాట్లాడుతున్న ప్రసన్నకుమారి

పెద్దపల్లి, జనవరి 18 : ప్రైవేట్ దవాఖానలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని డీఎంహెచ్‌వో ప్రసన్న కుమారి ఆదేశించారు. నివారం కలెక్టరేట్‌లో గోదావరిఖని, మంథనిలోని ప్రైవేట్ దవాఖాన వైద్యులు, నిర్వాకులతో సమావేశం నిర్వహించి, ఆమె మాట్లాడారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ దవాఖాన వైద్యులు, నిర్వాహకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బేసిక్ కార్మికులకు పర్మినంట్ ఆర్డర్లు

పాలకుర్తి, జనవరి18 : మండలంలోని బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కార్మాగారంలో పని చేస్తున్న 21 మంది బేసిక్ కార్మికులకు పర్మినెంట్ చేసిన ఆర్డర్లను శనివారం యూనియన్ అధ్యక్షుడు బయ్యపుమనోహర్‌రెడ్డి, హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట పార్థసారథి కార్మికులకు అందజేశారు. సుదర్ఘీకాలం కార్మాగారంలో వివిద ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులకు పర్మినెంట్ ఆర్డర్లు రావడంపై సంతోషం వ్యక్తచేశారు. ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఆర్ వైస్‌ప్రెసిడెంట్ పార్థసారదికి, యూనియన్ అధ్యక్షుడు బయ్యపుమనోహర్‌రెడ్డికి కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేణి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి దాడి మహేశ్, నాయకులు పోతులప్రసాద్, పుప్పాలరమేశ్, ఎదునూరినారాయణ పాల్గొన్నారు.

21న లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయండి

కోల్‌సిటీ, జనవరి 18: ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించే లెనిన్ శత వర్ధంతి సభను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ప్రపంచ విప్లవ ఉద్యమ చరిత్రలను లెనిన్ రచనలు అధ్యయనం చేయాలన్నారు. ఈ నెల 21 నాటికి లెనిన్ అమరుడై వందేళ్లు నిండుతున్నదనీ ఈ సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే శత వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు తోకల రమేశ్, శంకర్, గుమ్మడి వెంకన్న, పెండ్యాల రమేశ్, గూడూరు వైకుంఠం, మార్త రామన్న, గొల్లపల్లి చంద్రన్న, వైకుంఠం, లక్ష్మి, రాయమల్లు, రాములు, శంకర్ పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి టౌన్, జనవరి18 : నియోజకవర్గ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. శనివారం ఆర్‌కే గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముందుగా నియోజకవర్గంలోని 388 మందికి రూ. కోటి 12 లక్షల 7వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి వేయి కోట్లు నిధులు మంజూరు చేసి, పలు అభివృద్ధికి పనులకు బాటలు వేసినట్లు పేర్కొన్నారు.

ఎరుకల కులస్తుల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కృషి చేస్తా

అణాగారిన వర్గాలైన ఎరుకల సంఘం సభ్యుల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సిరి ఫంక్షన్ హాల్‌లో ఎరుకల హక్కుల సాధన-ఆదివాసీ ఎరుకల ఆత్మగౌరవ సభ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. ఎరుకల సంక్షేమానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఎరుకల సంఘం నాయకులు రాజు, కుమార్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, కౌన్సిలర్లు మల్లయ్య, సంపత్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నేడు ఆర్‌సీవో క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరిఖని, జనవరి 18 : నేడు ఆదివారం స్థానిక ఆర్‌సీవో క్లబ్ వద్ద మాత రిసెర్చి ఇన్‌స్ట్యూట్ ఆయుర్వేద నిపుణుడు విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగరేణి ఆర్జీ-1 అధికార ప్రతినిధి డీ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ వైద్యశిబిరాన్ని సింగరేణి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

1 ఇంక్లైన్‌లో రోడ్డు భద్రతపై అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 18: రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం జీడీకే 1 ఇంక్లైన్‌లో రోడ్డు భద్రతపై రామగుండం ట్రాఫీక్ సీఐ రాజేశ్వర్‌రావు కార్మికులకు అవగాహన కల్పించారు. ట్రాఫీక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ట్రాఫీక్ ఎస్ఐ హరిశేఖర్, సిబ్బంది ఉన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ముత్తారం, జనవరి 18 : మండలంలోని పోతారం గ్రామానికి చెందిన బండ రామకృష్ణ (30) హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఈ నెల 9న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన రామకృష్ణను హైదరాబాద్ నిమ్స్ దవాఖానకు తరలించి, అప్పటి నుంచి చికిత్స అందిస్తున్నారు. శుక్రవారం రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందాడు. తమ కొడుకు రామకృష్ణ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుడు తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

11 ఇంక్లైన్‌లో ఆరోగ్యంపై అవగాహన

గోదావరిఖని, జనవరి 18 : జీడీకే 11 ఇంక్లైన్‌లో రామగుండం ఏరియా దవాఖాన డిప్యూటీ సీఎంవో డాక్టర్ కిరణ్‌రాజ్ ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్య జాగ్రత్తలపై డాక్టర్ కే పద్మ కార్మికులకు అవగాహన కల్పించారు. హెచ్ఎంపీవీ వైరస్, బీపీ, మధుమేహం లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గని మేనేజర్ బీ మల్లేశం, సేఫ్టీ ఆఫీసర్ ఎం మల్లేశం, సంక్షేమాధికారి రవీందర్, ఫిట్ సెక్రటరీ శంకర్, తదితరులు ఉన్నారు.

ఎస్సీ,ఎస్టీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

రామగిరి జనవరి 18 : ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్జీ-3 కార్యాలయంలో జీఎం నరేంద్ర సుధాకరరావు, ఎస్పీ టూ జీఎం, జీ రఘుపతి, చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, కేంద్ర కమిటీ సభ్యుడు ఇరుగురాల శ్రీనివాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్, శ్రీరాంపూర్ ఏరియా కమిటీ సభ్యుడు డేగల ప్రవీణ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్జీ-3 జీఎం సుధాకరరావు

ఆర్జీ-1లో ఏఐటీయూసీ సభ్యత్వ నమోదు ప్రారంభం

గోదావరిఖని, జనవరి 18 : సింగరేణి ఆర్జీ-1లో శనివారం సింగరేణి గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ మేరకు జీడీకే 1 ఇంక్లైన్‌లో సభ్యత్వనమోదును యూనియన్ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ ప్రారంభించి, మాట్లాడారు. యూనియన్ ఆర్థికంగా బలోపేతం కోసం కార్మికవర్గం సభ్యత్వనమోదుకు సహకరించాలన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచీ కార్యదర్శి ఆరెల్లి పోశం, నాయకులు రంగు శ్రీను, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేశ్, నే